తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

2 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 305

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





# కెసిఆర్ రాగానే కాళేశ్వరం నీరు వదిలారు

- ఇన్నాళ్లు విమర్శలు చేస్తూ కాలయాపన చేశారు
- ముందే మేల్కొనివుంటే పంటలు కాపాడుకునే వారు
- నల్లగొండలో కెసిఆర్ పర్యటనల తరవాత ప్రజల్లో పునరాలోచన
- రేవంత్‌కు నల్లగొండ, ఖమ్మం నేతలతోనే ముప్పు
- పార్లమెంటరీ స్థాయి సమీక్షలో కెటిఆర్ విమర్శలు

**తరంగాలు-నల్లగొండ,**

కాళేశ్వరంపై అవాకులు చవాకులు పేలిన వారే..కెసిఆర్ రైతల బాట పట్టడంతో నీళ్లు విడుదల చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. విమర్శించిన కాళేశ్వరమే నీళ్లు అందిస్తున్నదని అర్థం అయ్యిందన్నారు. ఈ పని ముందే చేసివుంటే రైతుల పంటలు కాపాడుకునే వారిమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఏక్‌నాథ్ షిండేలు ఉన్నారని.. నీ పక్కనే ఉన్న ఖమ్మం, నల్లగొండ బాంబులతోనే నీకు ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీతో రేవంత్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ ఐదేండ్లు ఆయనే పాలించి, హామీలు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని -మిగతా 2 లో




## భారంగా టెట్ ఫీజులు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం

**తరంగాలు-హైదరాబాద్,**

టెట్ ఫీజుల పెంపుపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం తగదని హితవుపలికారు. సీటెట్‌తో పోల్చితే టెట్ ఫీజులు రెట్టింపు ఉన్నాయని విమర్శించారు. అధిక ఫీజులకు నిరసనగా బీఈడీ, డీఈడీ వాళ్లు పోరాడుతున్నా, అభ్యర్థులు రోడ్లెక్కి ఉద్యమిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు -మిగతా 2 లో

## కవిత బెయిల్ పిటిషన్ నాలుగు కు వాయిదా



**తరంగాలు-న్యూఢిల్లీ,**

దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఏప్రిల్ 4కు వాయిదా పడింది. తన కుమారుడి పరీక్షల దృష్ట్యా ఈ నెల 16 వరకు బెయిల్ మంజూరు చేయాలని మార్చి 26న ఆమె రౌస్ అవెన్యూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కవిత పిటిషన్‌పై సమాధానం చెప్పాలని న్యాయస్థానం ఈడీకి నోటీసులు జారీ చేస్తూ.. విచారణను వాయిదా వేసింది. గత నెల 15న హైదరాబాద్‌లోని తన నివాసంలో -మిగతా 2 లో




## తీహార్ జైలు కు కేజ్రీవాల్

- కేజ్రీవాల్‌కు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధింపు

**తరంగాలు-న్యూఢిల్లీ**

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా.. తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో కేజ్రీని సోమవారం కోర్టు ఎదుట హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ -మిగతా 2 లో



## ముమ్మరంగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్

- రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ4 గా ఉన్న మాజీ టాస్కఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాలతోనే -మిగతా 7 లో

## కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

- పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఎలా మాట్లాడుతారు
- అప్పులకుప్పగా మార్చి అభివృద్ది అంటే నమ్మాలా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**తరంగాలు-న్యూఢిల్లీ,**

పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కెసిఆర్ అర్థంపర్థం లేకుండా దిగజారి మాట్లాడుతున్నారని సూర్యాపేటలో భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శలు చేశారు. భారాస నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతుంటే ఆయన తట్టుకోలే పోతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటల్లో కొంచెమైనా వాస్తవాలు లేవన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. పదేళ్లు సీఎంగా -మిగతా 2 లో

## దేశ అభివృద్ధి కోసం బిజెపికి ఓటేయాలి

- కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను పోల్చుకోండి
- దేశంల ఎంతగా పురోగమించిందో గమనించండి
- మోడీ వచ్చాకనే ప్రపంచంలో గుర్తింపు వచ్చింది
- ఓటర్లను కోరిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తరంగాలు -హైదరాబాద్,**



గత కాంగ్రెస్ పాలనతో 10 ఏళ్ల మోడీ పాలనను పోల్చుకుని బిజెపికి ఓటేయాలని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఓటర్లను కోరారు. మోడీ వచ్చాక 500 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించారన్నారు. మహిళలకు 33 శాతం కోటా -మిగతా 2 లో

## సాగునీరు అందక కన్నీళ్లు పెడుతున్నారు

- రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది
- రైతులను పరామర్శించని మంత్రులు
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు



**తరంగాలు-హైదరాబాద్,**

రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు పంటలు తగులబెట్టుకుంటుంటే బాధ కలుగుతుందన్నారు. రైతులకు వ్యతిరేకం గా మంత్రి తుమ్మల మాట్లాడటం బాధకలిగిందని -మిగతా 2 లో

# తీహార్ జైలుకు కేజ్రీవాల్

(మొదటి తరువాయి)

రాజు.. ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. విచారణకు ఆప్‌నేత సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటిదాకా జ్యుడిషియల్ కస్టడీ విధించాలని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు ఆయనను జైలుకు తరలించనున్నారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్, భారాస ఎమ్మెల్సీ కవిత అరెస్టయి తిహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే.

# కవిత బెయిల్ పిటిషన్ నాలుగు కు వాయిదా

(మొదటి తరువాయి)

కవితను ఈడీ అరెస్టు చేసి మరుసటి రోజు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచిన సంగతి తెలిసిందే. ముందుగా ఈడీ 10 రోజుల కస్టడీకి కోరగా.. న్యాయస్థానం ఏడు రోజులకు అనుమతి ఇచ్చింది. అనంతరం మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. మూడు రోజులకు అనుమతించింది. ఈడీ కస్టడీ మార్చి 26న ముగియడంతో.. అదే రోజు కోర్టులో దర్యాప్తు సంస్థ అధికారులు ఆమెను హాజరు పరిచారు. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో తిహాడ్ జైలుకు తరలించారు. కవిత తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తన కుమారుడికి పరీక్షలు ఉండటంతో బెయిల్ ఇవ్వాలంటూ కోర్టుకెళ్లారు కవిత. ఏప్రిల్ 16వ తేదీ వరకు బెయిల్ కావాలంటూ పిటిషన్ వేశారు. తీహార్ జైలులో ఉన్న కవితకు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ మార్చి 26 న కోర్టు ఆదేశాలిచ్చింది. లిక్కర్ కేసులో కవిత పేరు లేకున్నా అరెస్ట్ చేశారన్నారు ఆమె తరపు లాయర్. అరుణ్ పిళ్లై స్టేట్మెంట్ లోని అంశాలను కోర్టులో ప్రస్తావించారు. 9 స్టేట్మెంట్ లు ఒకరకంగా ఉంటే.. పదో రిప్లే పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. 18నెలల ముందు దాఖలు చేసిన చార్జ్ షీటులో నిందితురాలిగా కవిత పేరు లేదన్నారు సింఘ్వీ. ఈడీ విచారణకు సహకరించినా కవితను అరెస్ట్ చేశారని కోర్టుకు తెలిపారు. కవితకు వ్యతిరేకంగా బుచ్చిబాబు స్టేట్మెంట్ ఫస్ట్ లో ఉన్నా.. ఆ తర్వాత ఇతర వాగ్మూలాలు భిన్నంగా ఉన్నాయన్నారు సింఘ్వీ.


# భారంగా టెట్ ఫీజులు

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాశారు. 'టెట్ ఫీజులు భారీగా పెంచడం వల్ల నిరుద్యోగులకు నష్టం కలుగుతున్నది. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే రాయితీని ప్రభుత్వం విస్మరించింది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం బాధాకరం. దీన్నీ బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. బీఆర్ఎస్ హయాంలో ఒక పేపర్, రెండు పేపర్లు రాసినా రూ.400 మాత్రమే ఫీజు ఉండేది. ప్రస్తుతం ఒక పేపర్‌కు రూ.వెయ్యి, రెండు పేపర్లకు రూ.2 వేలు వసూలు చేస్తున్నారు. సీబీఎస్సీ నిర్వహించే సీటెట్‌తో పోల్చితే డబుల్‌గా ఉండటం గమనార్హం.రిజర్వ్‌డ్ విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించకుండా, జనరల్ కేటగిరీ విద్యార్థులతో సమానంగా ఫీజు అమలు రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం. సీటెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు సీబీఎస్ఈ ఫీజు రాయితీ అమలు చేస్తున్నది. మన రాష్ట్రంలో ఏపీసెట్, ఐసెట్ ప్రవేశ పరీక్షల్లోనూ ఫీజుల రాయితీ అమలు చేస్తున్నారు. టెట్‌లో మాత్రం తెలంగాణ ప్రభుత్వం రాయితీ ఇవ్వడం లేదు. ఫీజు రాయితీ కల్పించకపోవడాన్ని నిరసిస్తూ బీఈడీ, డీఎడ్ అభ్యర్థులు పోరాడుతున్నారు. పుస్తకాలు వదిలి రోడ్లపైకి వచ్చి ఉద్యమిస్తున్నారు. అయినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం.. ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన' అని లేఖలో పేర్కొన్నారు.

# సాగునీరు అందక కన్నీళ్లు పెడుతున్నారు

(మొదటి తరువాయి)



వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కష్టపడి సాగుచేసిన రైతు తన పొలాన్ని తగులబెట్టుకునే దుస్థితి దాపురించిందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, నేతలు రైతుల దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. రైతుల దగ్గరికి వెళ్లే ధైర్యం కాంగ్రెస్ మంత్రులు, నేతలకు లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అదనంగా ఏదో వస్తుందని ఆశపడ్డామని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. హోల్‌సేల్‌గా కాంగ్రెస్ మోసం చేస్తుందనుకోలేదని బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఆత్మవంచన చేసుకొని ఎందుకు మాట్లాడు తున్నారని ప్రశ్నించారు. మంత్రిని చూస్తే జాలేస్తున్నదని, ఎవరిని మెప్పించడానికి పాట్లుపడు తున్నారని అడిగారు. ఉద్యమం సమయంలో చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి సీఎంలుగా ఉన్నపుడు వాళ్ల దృష్టిలో పడటానికి కేసీఆర్‌ను ఇంతకంటే ఎక్కువగా తిట్టారని విమర్శించారు. తర్వాత కేసీఆర్ దగ్గరికి వచ్చి మంత్రివర్గంలో పనిచేసి ఇప్పుడు మళ్లీ పక్క పార్టీలోకి పోయి తిడుతున్నారని చెప్పారు. ఇలాంటివి ఎన్నో చూశాం, ఎంతో మందిని చూశాం.. అమావాస్య తర్వాత పౌర్ణమి వస్తుంది. అన్ని అమావాస్యలు మావి కావు, అన్ని పౌర్ణమిలు మీవి కావన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు చేసినవన్నీ తుమ్మలకు తెలుసన్నారు. చేతనైతే రైతు భరోసా రూ.15 వేలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. తాము చేసినదానికంటే రైతులకు ఎక్కువ మేలు చేయాలని సూచించారు. కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద చల్లే దుర్బుద్దే కనిపించిందని విమర్శించారు. రైతులకు నీళ్లు ఇవ్వాలన్న సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు.ఉత్తర తెలంగాణలో సగటుకంటే ఎక్కువ వర్షపాతం నమోదయిందని, దక్షిణ తెలంగాణలో వర్షపాతం కొంచెం తక్కువ ఉందని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనంత వదరగ గోదావరిలో గత వర్షాకాలంలో వచ్చిందన్నారు. అత్యధిక వరద వల్లనే మేడిగడ్డ బరాజ్‌లో రెండుమూడు పిల్లర్లకు నష్టం కలిగిందని చెప్పారు. ఇప్పుడు ఎత్తిపోస్తున్న నీళ్లే రెండు నెలల కింద ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు. కాంగ్రెస్‌కు పాలన చేతగాక మందిమీద నిందలు వేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారంలో ఉన్నవాళ్లు మాటలతో ఎక్కువ రోజులు దృష్టి మరల్చలేరన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరువుకు కేరాఫ్‌గా కాంగ్రెస్ పాలన ఉండేదని, నిబద్ధత ఉంటే రైతు దశ మార్చవచ్చని కేసీఆర్ నిరూపించారని తెలిపారు. వ్యవసాయం చేయొచ్చని రైతులకు కేసీఆర్ భరోసా కల్పించారని చెప్పారు.

# కెసిఆర్ రాగానే కాళేశ్వరం నీరు వదిలారు

(మొదటి తరువాయి)

ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నప్పటికీ రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఇవ్వలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్రామాల్లో రైతులు కుతకుత ఉడుకుతున్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండి అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటడు. చెప్పుతో కొట్టమన్న ఆయన అహంకారానికి ఓటు అనే ఆయుధంతో వేటు వేయండి. రైతుబంధు దుబారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటుండు. అహంకారంగా మాట్లాడే ఈ జిల్లా నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే, రూ. 15 వేల రైతుబంధు ఇవ్వాలంటే, వరి ధాన్యానికి బోనస్ రూ. 500 ఇవ్వాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలి. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తాము ఏవీ అమలు చేయకున్నా.. మళ్లీ మాకే ఓటేశారని తప్పించుకు తిరుగుతారు. సీఎం రేవంత్ జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా అంటుండు. తనకు తెలిసి జేబు దొంగలు తిరుగుతారు ముఖ్యమంత్రులు తిరుగరని కేటీఆర్ తెలిపారు. పేగులు కట్ చేసి మెడలో వేసుకుంటా అంటుండు. అది ముఖ్యమంత్రి చేసే పనా.. అది బోటి కొట్టేడు చేసే పని. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయకున్నా.. ఇక్కడ ఖాళీ బిందెలు ఉన్నాయి. అయినా లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు.. అని కేటీఆర్ ప్రశ్నించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెళ్లి నితిన్ గడ్కరీ వద్ద నేనొస్తా నేనొస్తా అని అంటున్నారట. రుణమాఫీ చేయ్. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇస్తానని చెప్పావు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తా అన్నావు.. దాని కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్ల మీద పడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 10 వేలు ఇచ్చి ఆదుకోవాలి. దమ్ముంటే ఈ పనులు చేసి చూపించు అని కేటీఆర్ సవాల్ చేశారు. పొంకనాల పోతిరెడ్డి మాటలు విని



ప్రజలు మోసపోయారు. నిజం నిలకడ మీదనే తెలుస్తుంది. ఇదే తెలంగాణ ప్రజలు ప్రేమతో, దయతో పదేండ్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగాన్ని తలపించింది. ఇక బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. బీజేపీకి బీ టీమ్ బీఆర్ఎస్ అని రాహుల్ గాంధీ నుంచి రేవంత్ దాకా మాట్లాడారు. ఇవాళ రాహుల్ మాట్లాడుతూ.. మోదీ దొంగ అంటడు. రేవంత రెడ్డేమో మోదీ మా పెద్దన్న అని అంటుండు. అదానీ ఫ్రాడ్ అని రాహుల్ అంటుంటే.. అదానీ మా ఫ్రెండ్ అని రేవంత్ అంటుండు. లిక్కర్ స్కాం లేదు.. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అన్యాయం అని రాహుల్ అంటుండు. లిక్కర్ స్కాం నిజమే. కవిత అరెస్టు కరెక్ట్ అని రేవంత్ అంటుండు. గుజరాత్ ఓ ఫేక్ మోడల్ అని రాహుల్ అంటడు.. తెలంగాణను గుజరాత్ మోడల్‌లా చేస్తా అని రేవంత్ అంటున్నాడు. రేవంత్ రాహుల్ కోసమా, మోదీ కోసమా పని చేసేది. ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఇదే రేవంత్.. షెల్టర్, భవిష్యత్, కేసుల నుంచి బయటపడటం కోసం బీజేపీలో చేరుతారు. ఈ మాట పదిసార్లు అన్నాను. కానీ ఈ విషయంలో మాత్రం రేవంత్ స్పందించడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ నిన్నటి పర్యటన వీడియోలు చూస్తే నల్గొండ జిల్లాలో ఎలా ఓడిపోయామో తెలియడం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పదేళ్ల నిజం ముందు వంద రోజుల అబద్దాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మోసపోయినోళ్లు బీఆర్ఎస్ ఓటేయాలని.. రుణమాఫీ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలన్నారు. కరెంటు, నీళ్లు ఇవ్వక పోయినా, పంటలు ఎండినా కాంగ్రెస్‌కే ఓటు వేస్తే ఐదేళ్లు తప్పించుకుంటారన్నారు. తప్పు ప్రజలది కాదు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి మనం తీసుకెళ్లలేకపోయాం. అందువల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని కేటీఆర్ తెలిపారు. తుంగతుర్తి, సూర్యాపేటలో కేసీఆర్ పర్యటన సందర్భంగా జనంలో ఆ ఎమోషన్ చూస్తుంటే.. అసలు నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓడిపోయిందనేది అర్థం కాలేదు. ఓటమి గల కారణాలపై ఈ వంద పది రోజుల్లో వేల మందితో కూర్చొని మాట్లాడుకున్నాం. ఏం జరిగిందని విశ్లేషించుకున్నాం. నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ సభలకు హాజరైనప్పుడు.. ఆ జనాన్ని చూసి బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మాం. ర్యాలీలు, సభలకు వచ్చిన జనాలను, వారి ఉత్తేజాన్ని చూసిన తర్వాత నల్లగొండలో 12 లో 8 సీట్లు గెలుస్తామన్న విశ్వసాంతో ఉన్నాం. కానీ ఫలితాలు దానికి భిన్నంగా వచ్చాయన్నారు. మన మిత్రుడు భూక్యా జాన్సన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత దాదాపు 45 నియోజకవర్గాల్లో ఓయూకు చెందిన 20 మంది విద్యార్థులతో సర్వే చేయించారు. ఆ సర్వేలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయని కేటీఆర్ తెలిపారు. మనం తప్పకుండా పార్టీ కుటుంబ సభ్యులుగా కేసీఆర్ బిడ్డలుగా ఆత్మ విమర్శ చేసుకోవాలి. మొన్న జరిగిన పొరపాట్లు పార్లమెంట్ ఎన్నికల్లో జరగకూడదు. పని చేసుకుంటూ వెళ్లిపోయాం.. కానీ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లలేదు. ఎందుకంటే బీఆర్ఎస్ పాలనలో ఒక లక్షా 60 వేల 283 మంది పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం.

# కెసిఆర్ దిగజారుడు రాజకీయాల

(మొదటి తరువాయి)

ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు. మైక్ సమస్య వస్తే..కరెంట్ కోతలు అంటూ అబద్దాలు మాట్లాడారని చెప్పారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కి.మీ. దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని దుయ్యబట్టారు. దూరంగా ఉండటం వల్ల థర్మల్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చువుతోంది. పర్యావరణ అనుమతులు పొందటంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తెలంగాణకు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. విభజన చట్టం ప్రకారమే రాష్ట్రానికి ఎన్టీపీసీ మంజూరయ్యింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ఎ÷-లాంట్ నిర్మించాల్సి ఉంది. కానీ, కమీషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి పవన్ ప్లాంట్ చేపట్టారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా నమోదైంది. సరఫరా లేకుంటే ఇంత వినియోగం ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఏప్రిల్, మే నెలలోనూ సరిపడా విద్యుత్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాం. దేశమంతా గ్రిడ్ అనుసంధానం 2013లోనే యూపీఏ ప్రభుత్వం చేసింది. పదేళ్లలో పాలనలో కేసీఆర్ ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పాలి. అందరికీ రెండు పడకగదుల ఇళ్లు నిర్మించి ఇచ్చారా?ప్రతి మండలంలో బాలబాలికలకు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ప్రతి నియోజకవర్గంలో కేజీ టూ పీజీ విద్యాలయాలు నిర్మించారా? దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా? రైతులకు రుణమాఫీ ఐదేళ్లలో పూర్తి చేశారా? వర్షాకాలంలో అధికారంలో ఉన్నది ఎవరు? వాననీటిని రిజర్వాయర్లలో నింపే పరిస్థితి లేకుండా చేసిందెవరు? ప్రపంచంలోనే అత్యద్భుతం అని చెప్పిన కాళేశ్వరం కుంగిపోయింది. అన్ని లెక్కలతో చర్చకు రావడానికి నేను సిద్ధం అని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అంతేగాకుండా తెలంగాణ ప్రజలపై మాజీ సీఎం కేసీఆర్ మోయలేని భారం మోపారని భట్టివిక్రమార్క అన్నారు. కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలేనని అన్నారు. ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలను కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు వేల మెగావాట్ల పవర్ తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉందని చెప్పారు. 2400 మెగావాట్ల పీపీఏ అగ్రిమెంట్లు చేసుకోకుండా కేసీఆర్ కుట్ర చేశారని మండిపడ్డారు. ఆయన పాపం వల్లే ఎన్టీపీసీ రాష్ట్రానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నేతలు లాభం కోసం కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీపీసీ వల్ల కరెంట్ యూనిట్‌కు 9 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆ సంస్థకు లక్ష పదివేల కోట్ల రూపాయలను గత కేసీఆర్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనకు వస్తున్నామని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పూర్తి చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ లాగా ప్రధానమంత్రి కలవడానికి పది రోజులు ఇక్కడే ఉండి కుట్రలు చేయలేదన్నారు. తాము ఇతరులతో చర్చలు జరపలేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం కాల్వల్లోకి కేసీఆర్ నీరు వదిలారన్నారు. ఇప్పటికే తాము ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని, కరెంట్‌ను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2019 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే మొదటి నెల ఉద్యోగులకు జీతాలు ఇచ్చిందని... తాము వచ్చిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామని చెప్పారు. రూ. 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను పెడితే అవి కూడా ఇచ్చుకుంటూ వచ్చామన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చామని చెప్పారు. 5 ఏళ్లలో మహిళలకు వడ్డీలేని లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ వచ్చాకే వర్షాలు రావడం లేదని కేసీఆర్ అంటున్నారని... జూన్‌లో ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న దగ్గరి నుంచే వర్షాలు రావట్లేదన్నారు. రిజర్వాయర్‌లో ఎక్కడ నీళ్లు లేకున్నా అది కేసీఆర్ పుణ్యమేనని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంలో నీళ్లు లేకుండా కేసీఆర్ చేశారని భట్టివిక్రమార్క మండిపడ్డారు

# దేశ అభివృద్ది కోసం బిజెపికి ఓటేయాలి

(మొదటి తరువాయి)

ఇచ్చారని, హైవేలు నిర్మించారని, వ్యవసాయ వృద్ధికి సాయమందించారని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అనేక అంశాలపై మాట్లాడారు. వారు పేదలకు బ్యాంకు ఖాతాలు ఎందుకు అని హేళన చేశారన్నారు. ప్రస్తుతం పేదలు దాదాపు రూ. 2 లక్షల కోట్లు పొదుపు చేశారు. గతంలో నిరర్ధక ఆస్తులు చాలా ఉండేవి. బిజెపి ప్రభుత్వం వచ్చాక 55 కోట్ల కొత్త బ్యాంకు ఖాతాలు ఇచ్చామన్నారు.కాంగ్రెస్ హయాంలో ద్రవ్యోల్బణం 12శాతానికి పైగా ఉండేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అత్యంత వేగంగా పతనం అవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ సహకరించలేదన్నారు. ప్రారంభోత్సవానికి మాత్రమే కేసీఆర్ వచ్చారని తెలిపారు. ఆ తర్వాత ఎప్పుడూ కేసీఆర్ దానిని పట్టించుకోలేదని విమర్శించారు. తండ్రీ, కొడుకులతోనే తెలంగాణ నాశనమయిందని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌ను చూసి జాలిపడాలన్నారు. ఓటమి తర్వాత కూడా ఆయన సీఎం అయినట్టు ఫీల్ అవుతున్నారని అన్నారు. పదేళ్లుగా దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే బీజేపీ ప్రచారం ఉంటుందని వెల్లడించారు. సీఎం కావాలనుకున్న కేటీఆర్ ఆశలయ అడియాశలు అయ్యాయన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా మోదీ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ప్రజల బ్రతుకులు మారలేదన్నారు. తాత్కాలికంగా ఓట్లు పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రపంచానికే సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. సంక్షేమం కోసం 34 లక్షల రూపాయలు ఖర్చు చేసింది మోదీ ప్రభుత్వమని తెలిపారు. దేశంలో డిజిటల్ విప్లవం తీసుకుని వచ్చామమని.. జీఎస్టీ వ్యాపారస్తులకు వరంగా మారుతోందన్నారు. 1.66 లక్షల కోట్ల రూపాయలు ప్రతి ఏటా జీఎస్టీ ద్వారా దేశానికి ఆదాయం వస్తుందన్నారు. 26,500 కోట్ల డిజిటల్ ట్యాన్జక్షన్స్ దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చాయన్నారు. జనధన్ ఖాతాలతో 2 లక్షల కోట్ల రూపాయలు నేడు వారి సేవింగ్స్ అకౌంట్‌లలో జమ చేసుకున్నారన్నారు. పన్ను రాయితీ 7 లక్షల రూపాయలకు పెంచింది మోదీ ప్రభుత్వమని చెప్పారు. హైదరాబాద్ మెట్రోకు 12 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు.

# బీజేపీ ప్రభుత్వంలో
# దేశ ప్రథమ పౌరురాలికి ఇచ్చే గౌరవం ఇదేనా

-దేశ ప్రథమ పౌరురాలు కూర్చోవడానికి కనీసం కుర్చీ ఇవ్వలేని స్థితిలో ప్రధాని మోడీ గారు..
-బీజేపీ ప్రభుత్వంలో స్త్రీని దేవతల పూజించే దేశంలో ప్రథమ పౌరురాలికే అవమానం.
-ఈ దేశంలో దళిత, గిరిజనులు హిందూ మతస్థులు కారా.
-హిందూ మతంలో కొన్ని కులాలకు లభించిన గౌరవ, మర్యాదలు దళిత, గిరిజనులకు ఎందుకు లభించట్లేదు.
-గొల్లపల్లి రాజేందర్ గౌడ్



**తరంగాలు /ములుగు**
హిందూ మత సంక్షేమమే తన ధ్యేయం అని చెప్తూ హిందూ ప్రజలను మోసం చేస్తున్న ఓ మోడీ గారు సమాధానం చెప్పండి, ఈ దేశ రాష్ట్రపతి, ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము గారు కూర్చోవడానికి కుర్చీ లేదా? లేక తానొక గిరిజన స్త్రీ అయినందుకు గౌరవం, మర్యాద దక్కట్లేదా అని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మరియు ములుగు నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హిందూ మతం సకల సంప్రదాయాల పుట్టిల్లు, భారత దేశ ప్రాచీన సంస్కృతిని కాపాడుతూ ప్రతి ఒక్కరినీ సమంగా చూసుకుంటూ పశు పక్షాదులను సైతం ప్రేమతో అక్కున చేర్చుకునే మతం హిందూ మతం, అలాంటి హిందూ మత సంస్కృతి సంప్రదాయాలను కావాలని బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ కులాల పేరిట రాజకీయం చేస్తూ, దేవాలయాల పేరుతో రాజకీయం చేస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. స్త్రీనీ దేవతల పూజించే దేశంలో భారత దేశ ప్రథమ పౌరురాలికే గౌరవం లేకపోతే, సామాన్య స్త్రీల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. దేశంలో ఎప్పుడు అయితే బీజేపీ ప్రభుత్వం వచ్చిందో అప్పటి నుండి హిందూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ, హిందూ మతం ప్రమాదంలో ఉందని కల్లిబొల్లి కబుర్లు చెపుతూ, యావత్తు దేశ ప్రజలను ప్రధాని మోడీ గారు మోసం చేస్తున్నారు. ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు, క్రూడాయిల్ ధరలు అమాంతం పెంచి, సామాన్యుడి నడ్డి విరిచాడు మోడీ, జీఎస్టీ పేరుతో అధిక పన్నును వసూల్ చేసి, ప్రజా ధనాన్ని అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తులకి దోచిపెడుతూ సామాన్య మనిషి బ్రతకలేని స్థితికి తీసుకు వచ్చాడు. మోడీ ప్రభుత్వం వచ్చాక ఏటా ఇస్తా అని చెప్పిన 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ, ఎంతమంది భవితవ్యం మారింది, అసలు పదేండ్ల బీజేపీ ప్రభుత్వంలో ఎన్ని ఇండ్లు వచ్చాయి, ఎన్ని లోన్లు వచ్చాయి, పేదరిక నిర్మూలనా ఏ పథకంతో నిర్మూలించాడు ప్రతి ఒక్కరూ నిలదీయాలని డిమాండ్ చేశారు. దేశం కోసం, ధర్మం కోసం అని బ్యాంకు ఎగవేత దారుల రుణాలను మాఫీ చేస్తూ, కనీసం పంట ఋణం కూడా ఇవ్వని ప్రధాని, రైతులకు నల్ల చట్టాలు తెచ్చి, రైతుల పోరాటం చేస్తుంటే బండ్లతో రైతుల ప్రాణాలు తీసిన ఘనత ప్రధాని మోడీ గారిదే అన్నారు. మనం రోజూ వాడుకునే పప్పు, నూనె దగ్గరినుండి ప్రతి ఒక్క వస్తువుపై, సరుకులపై అడ్డగోలుగా ధరలు పెంచి, అధిక పన్నులు వసూల్ చేసి మన దేశ ధనాన్ని కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెట్టిన మోడీ గారిని ఒక్కసారి నిలదీసి అడగండి. ప్రజలారా ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే బీజేపీ నాయకులను ప్రశ్నించండి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన లబ్ది ఏంటో ఒక్కసారి ప్రశ్నించండి, నిలదీయండి అని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం అని మాయమాటలు చెప్పే ఓ మోడీ గారు గౌరవ హోదాలో ఉన్న స్త్రీని నిలబెట్టి మీరు కూర్చోవడం భావ్యమా? మన హిందూ మతం స్త్రీనీ దేవతల పూజించమని చెప్పింది. కానీ మీరు ఏం చేస్తున్నారు గిరిజన బిడ్డ అయిన ద్రౌపది ముర్మూ గారిని కావాలని నిలబెట్టి మీ కుల అహంకారాన్ని చూపించారు. హిందూ మతంలోని ఒక గిరిజన కులంలో పుట్టిన ఒక ఆడబిడ్డకు గౌరవం ఇయ్యలేని నీచ స్థితిలో ఉన్న మీరు ఈ దేశ ఆడబిడ్డలకు ఎలా గౌరవం ఇస్తారు, ఈ దేశ స్త్రీలను ఎలా కాపాడతారు. హిందూ మతం అని చెప్తూనే ఇంకా ఎన్నాళ్ళు దళిత, గిరిజన, మహిళా సోదరీమణులను ఇంకా నీచంగా చూస్తారు. దళిత, గిరిజనులు హిందూ మతం వారు కాదా లేక మీరు హిందూ మత పరిరక్షణ పేరు చెప్పుకుని పదవులు అనుభవిస్తున్నారా? చెప్పండి అని ప్రధాని మోడీ గారిని ప్రశ్నించారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శించిన బిజెపి ఎంపి అభ్యర్థి సీతారాం నాయక్



**తరంగాలు / నరసింహుల పేట**
మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండలం పెద్ద నాగారం గ్రామంలో బలుగూరి సోమి రెడ్డి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి ని వ్యక్తం చేశారు.. కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.సీతారాం నాయక్ వెంట డోర్నకల్ బిజెపి ఇన్చార్జి సంగీత,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణ 33 వ వార్డ రామ్ నగర్ నందు జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలి33 వ వార్డు ఇంచార్జ్ ఇమ్రాన్ సహకారంతో జనయేత్రి ఫౌండేషన్ వ్యస్థాపకులు మునీర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమం కు ప్రజలు పెద్ద ఎత్తున సహకరించి 80 నుండి 90 వరకు బిపి ,షుగర్ థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమం కు సేవలు అందించిన వైద్య సిబ్బందులు యాదగిరి యం ఎల్ టి, రమణారెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, పోగుల సందీప్, నందిని, షాహిర్, సాయి, చరణ్, అఖిల్ వారికి ఇమ్రాన్ చేతుల మీదుగా బాక్స్ గిఫ్టుగా అందించడం జరిగింది వారి సేవలకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఇట్లు 33వ వార్డ్ రామ్ నగర్ షాబునగర్ ఇంచార్జ్ ఇమ్రాన్ షేక్

# పేదింటి విద్యార్థి
# విదేశాలకు చిన్ననాటి కళ సహకలం

-డాక్టర్ గోమాస్ శ్రీను గారికి నేతకానీ కుల సంఘం ఘనంగా సన్మానం
-పి. ఎచ్.డీ పూర్తి చేసుకొని ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్తున్న గోమాస్ శ్రీను





**తరంగాలు/కన్నాయిగూడెం**
తిమ్మంపేట స్కూల్లో సన్మానం కార్యక్రమం నేతకానికుల సంఘం మండల అధ్యక్షులు జాడి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల ఎచ్ ఎం భాగ్యలక్ష్మి మేడంగారు, తిమ్మంపేట స్పెషల్ ఆఫీసర్ రాంబాబు సార్ గారు, మరియు ప్రగతి సేవా సంస్థ ఫౌండర్ జాన్ సార్ గారు పాల్గొని గోమాస్ శ్రీను గారిని అభినందిస్తూ మీ యొక్క సేవలు భవిష్యత్తులో పాఠశాలకు గ్రామానికి ఉండాలని అలాగే మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారు కాబట్టి వారిని ఎప్పటికీ మరువద్దని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో నేతకానికులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దీకొండ కాంతారావు మానవహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి నేతకానికుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం నరసింహ రావు మాలమహానాడు మండల అధ్యక్షులు మైప లాలయ్య అంబేద్కర్ సంఘం మండలనాయకులు బోడ రామచంద్రం అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్పి కిరణ్ నేతకానికుల సంఘం నాయకులు సునారి నాగేంద్రబాబు దుర్గం బిక్షపతి కుమ్మరి చిన్న పాఠశాల ఉపాధ్యాయ బృందం,అలాగే గోమాస్ శ్రీనుగారి కుటుంబ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# రాజకీయ పరిస్థితులపై
## చర్చించిన మంత్రి



**తరంగాలు/ హనుమకొండ**
కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం కడియం శ్రీహరి ఆయన కూతురు కడియం కావ్య సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కొండ మురళి దంపతులను హనుమకొండ రాంనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న ఆదరణ పార్లమెంటు ఎన్నికలలో చర్చించారు.

# దమ్ము లేని అవిశ్వాసం
# రామారెడ్డి మండల ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి



**తరంగాలు/కామారెడ్డి**
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం బిఆర్ఎస్ పార్టీ ఎంపీపీ అవిశ్వాసం దమ్ము లేనిదని నారెడ్డి దశరథ్ రెడ్డి.అన్నారు. ఈసందర్భంగా రామారెడ్డి మండల ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు మాట్లాడుతూ, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం ఏర్పాటు చేసి, కొత్త జిల్లాలు అలాగే కొత్త మండలాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రామారెడ్డి కొత్త మండలం ఏర్పడంతో తొలి ఎంపీపీగా దశరథ్ రెడ్డి గెలవడం జరిగిందని అన్నారు. మాజీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సాహకారంతో మండల నాయకుల సహకారంతో రామారెడ్డి మండలాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కొంతమంది ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరి ఎంపీపీ పై అవిశ్వాసం పెట్టడం జరిగింద న్నారు. ఎంపిటిసిలకు వాస్తవాలు చెప్పితే గతంలో ఉద్యమాలు చేసిన వ్యక్తి అని గ్రహించి నాకు రామారెడ్డి మండల ఎంపీటీసీలు మద్దతు తెలిపినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని అన్నారు. అభివృద్ధి కోసం సహకరించిన వివిధ గ్రామాల సర్పంచులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆధర్మం పైన ధర్మం గెలిచిన విజయం, ఈ అవిశ్వాసం పైన ఎంపీపీ దశరథ్ రెడ్డి నేగ్గినందుకు కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక్క దిక్షూచి లాగా అయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో బాగంగా అబద్ధాల మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అడుగు పెట్టిందని ఎద్దేవా చేశారు. ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వేసవికాలం తాగునీటి సరఫరాపై సమావేశం



**తరంగాలు/ మహబూబాద్**
మహబూబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణంలో వేసవి కాలం తాగునీటి సరఫరా నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్. పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ నోముల రవీందర్,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డి ఈ ఉపేందర్ ఫోర్ లీడర్ సువర్ణపు సోమయ్య, కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, పోతురాజు, దండే పోయిన వెంకన్న భానోత్ హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

- ఇచ్చిన ప్రతి హామీ అమలు పరుస్తా..
-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..





**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**
నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తాను శాయసక్తుల కృషి చేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజక వర్గం ఐదవ డివిజన్ లోని దాసరి వాడ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా మాటలు చెప్పడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నదని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన శ్రీ వికాస్ స్కూల్ విద్యార్థి



**తరంగాలు /సంగెం**
మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలో శ్రీ వికాస్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న శాఖమూరి అనుదీప్ రమేష్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతికి అర్హత సాధించడం జరిగింది. ఇందు గాను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పెండ్యాల సురేష్ ఆ విద్యార్థిని అభినందించారు. తమ కుమారుడు నవోదయలో సీట్ సాధించడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు మరియు శ్రీ వికాస్ పాఠశాల తరఫున ఉపాధ్యాయ బృందం విద్యార్థిని సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు జరిగింది.

## శ్రీకృష్ణ ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**తరంగాలు/కేసముద్రం**
కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఉన్న ఆర్యవైశ్య భవన్ ఎదురుగా నూతనంగా శ్రీ క్రిష్ణ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్ ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకు వినియోగదారులకు మంచి సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని అలాగే వినియోగదారులకు నాణ్యమైన ఫ్లెక్సీలు అందించి మన్ననలు పొందుతూ అభివృద్ధి చెందాలని ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రోప్రైటర్ సంకేపల్లి రాజేష్ ను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రైల్వే స్టేషన్ గాంధీ సెంటర్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన నవీన్ బైక్ పార్కింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్య మురళి నాయక్, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట సంజీవ రెడ్డి, టి పి సి సి అధ్యక్షులు గూగులోత్ దసురు నాయక్, మండల కోశాధికారి చిదురాల వసంతరావు, కేసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి, కీర్తి సురేందర్ మాసాడి శ్రీను,ఇనుగుర్తి మండల అధ్యక్షులు కురెల్లి సతీష్ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు పేరుమండ్ల చరణ్ గౌడ్, యూత్ నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు ప్రిసైడింగ్,అసిస్టెంట్ అధికారులు అవగాహన కలిగి వుండాలి

**-జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోడుభూముల కొట్లాటపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

-కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సామ్యూల్ పై అక్రమ కేసును ఎత్తివేయాలి
-అమాయక గిరిజనులపై తప్పుడు కేసులను తొలగించాలి
-టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం బుగ్గపాడు గ్రామంలో రెండు గిరిజన వర్గాల మధ్య పోడు భూముల కోసం జరిగి గొడవకు ఆ జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి శామ్యూల్ కు ఎటువంటి సంబంధంలేదని, గొడవ జరిగేటప్పుడు ఎక్కడో చింతలపాడులో ఉన్న శామ్యూల్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మద్దిశెట్టి అజయ్ మాట్లాడుతూ చంద్రాయపాలెం, బుగ్గపాడు ,గ్రామాలకు చెందిన గిరిజనులు పోడు భూముల కోసం జరిగిన గొడవలలో అక్కడికి చేరుకున్న సత్తుపల్లి పోలీసులు గిరిజనుల మహిళపై చేయి చేసుకోవటమే కాకుండా దూర్భాషలాడిన నేపథ్యంలో పోలీసులపై గిరిజనులు దాడి చేశారని ఆరోపించారు. పోలీసులు ప్రజాక్షేమము కోసమే పనిచేస్తారని, పోలీసులపై దాడి చేసిన వారిని ఎవరు క్షమించరని వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు. కానీ అధిక మొత్తంలో పోలీసులు అక్కడకు చేరుకొని అనేకమంది గిరిజనులపై అక్రమ కేసులు బనాయించి స్టేషన్కు తీసుకువెళ్లి గిరిజనులపై తీవ్రంగా దాడి చేయడం దారుణమన్నారు. పోడు భూముల కోసం జరిగిన గొడవపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొని, అమాయక గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా నాయకులు మద్దిశెట్టి శామ్యూల్ పై ఫారెస్ట్ అధికారులచే ఉద్దేశి పూర్వకంగా కంప్లైంట్ చేయించి ఖమ్మం పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి రాత్రంతా రహస్యంగా దాచి ఉంచారని ఆరోపించారు. ఇట్టి విషయాలపై విచారణ కమిటీని నియమించి నిజానిజాలు వెలికితీయాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నవీన్ నాయక్, ధరావత్ లక్ష్మి, రచ్చ సుజాత, లగావత్ లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన ఎంపీ నామ

**-రైతులకు భరోసా కల్పించిన ఎంపీ నామ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**
కొణిజర్ల మండలం తీగల బంజరలో ఎండిపోయిన మొక్కజొన్న పంట చేలను ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి ఎంపీ నామ నాగేశ్వరరావు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల రాష్ట్రంలో తాగు సాగు నీటి ఇబ్బందులు తలెత్తి పంటలు ఎండిపోయి ప్రజలు రైతులు అల్లాడిపోతున్నారని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నామ మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ళలో ఎన్నడూ ఈ దుస్థితి లేదని అన్నారు. ఉన్నకాస్త పొలంలో మొక్కజొన్న సాగుచేస్తే నీళ్ళందక ఎండిపోయిందని బాధిత రైతు భూక్య శ్రీను దంపతులు ఆవేధన వ్యక్తం చేశారని చెప్పారు.నష్ట పోయిన రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు రైతు పక్షంగా ఉండి, పోరాడుతానని స్పష్టం చేశారు. ముందస్తు కార్యాచరణ లేకపోవడం వల్లనే ఈ దుస్థితి దాపురించిందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే ఖమ్మం జిల్లా వాణిని లోక్ సభలో వినిపించి, జిల్లా మరింత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు రాజకీయలకతీతంగా పని చేసి,తెలంగాణా, ఖమ్మం జిల్లా అభివృద్ధికి పని చేశానని గుర్తు చేశారు.నీళ్లు, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల జడ్పీటీసీ పోట్ల కవిత , శ్రీయుతులు ముత్యాల సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు , చల్లా మోహన్ రావు,డాక్టర్ కాపా మురళి, బోడేపూడి బాబు, పారుపల్లి రవి, విజయ్, వీరన్న,పొగుల శ్రీను, పాస%శీ%గులపాటి శ్రీను, బోడపోతుల బాబు,దరిపల్లి రామారావు, భూక్యా మాన్ సింగ్, రవీందర్ , చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ





**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్**

ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్సి , ఎఐసిసి జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి, కేసి వేణుగోపాల్ లను డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని రామకృష్ణ వారిని కోరారు. వారు సానుకూలంగా స్పందించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్సి,ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి ,కేసు వేణుగోపాల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ టికెట్ తనకు కేటాయించాలని తన పార్టీలో కష్టపడిన వ్యక్తిగా పెద్దల సహకారంతో ఇన్ని సంవత్సరాలు గత ప్రభుత్వం ఎన్నో దుర్మార్గమైన ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ పై విషం చింపిన ఎదురు నిలిచి పార్టీ కోసం కష్టపడిన వ్యక్తుగా నేను నిలబడ్డానని తెలిపారు. అనేకమైన కేసులు పెట్టి నన్ను ఇబ్బందులు పెట్టిన భయపడకుండా వారికి ఎదురు నిలిచాను , పెద్దల ఆశీర్వాదంతో కార్యకర్తలకు అండగా ఉన్నాను. వరంగల్ లో ఒక కీలక పాత్ర పోషించానని ,కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వ్యక్తికి టికెట్ కేటాయించాలని, వరంగల్ ప్రజల తరఫున వరంగల్ అభివృద్ధి కావాలన్నా కార్యకర్తలతో నే సాధ్యం, ఒక కార్యకర్తకు మీరు గుర్తింపు ఇస్తే వరంగల్ ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తారని అన్నారు. అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపిస్తారని వరంగల్ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినట్లు రామకృష్ణ తెలిపారు.

# బిఆర్ఎస్ నేతలు సోయి లేకుండా మాట్లాడుతున్నారు

**-ప్రకృతి వైపరీత్యం ప్రభుత్వ తప్పా**
**-పది ఏండ్లు గా ఒక్క ప్రాజెక్ట్ పైనే దృష్టి**
**-అదీ కూడా ప్రజలకు అక్కరకు రాని ప్రోజెక్ట్**
**-బిఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే కరువు**
**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ప్రకృతి వైపరీత్యాన్ని ప్రభుత్వ తప్పుగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గు చేటని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మండిపడ్డారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రబీ సీజన్ ముగింపు దశ కు వచ్చిందని ఈ టైం లో పంట పొలాలు ఎండి పోయాయనడం విడ్డూరంగా ఉందని అన్నారు. పాలేరు జలాశయం అడుగంటడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. పది ఏండ్లు అధికారం లో ఉంది ఒక్క కాళేశ్వరం ప్రోజెక్ట్ కే డబ్బులు వృధా గా ఖర్చు చేశారని దాని వల్ల వచ్చిన కమిషన్ లతో వారి జేబులు నింపుకున్నారే తప్ప అది ప్రజలకు ఉపయోగ పడేలా లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు మాత్రమే అయిందని ఈ రెండు నెలల ప్రభుత్వంతోనే రాష్ట్రంలో చెరువులు ఎండి పోయాయని, కరువు వచ్చింది అని అనడం హాస్యాస్పదమన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం పది ఏండ్లు అధికారం లో ఉండి సంపద అంతా జలగల పట్టి పీల్చుకొని ఖాళీ ఖజానాను అప్పగించారని విమర్శించారు. జిల్లాల్లో బిఆర్ఎస్ శఖం ముగిసిందని ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని చెరువుల దగ్గరకు పోయి మీరు కార్చే మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోగలరని ఎద్దేవ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఉనికి చాటుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాత పార్టీ అని ఖచ్చితంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. గతంలో భట్టి విక్రమార్క సిఎల్పీ నేతగా ఉన్నప్పుడు రాయలసీమ సంగమేశ్వర ఎత్తిపోతల పథకం గురించి కృష్ణ బేసిన్ నుండి రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఆంధ్ర తన్నుకుపోతా ఉంటే దీని మీద అందరం పోరాటం చేయాలని చెప్తే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయి నేడు ప్రోజెక్ట్ లో నీళ్ళు లేవంటూ ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... డిసెంబర్ 10 వరకూ బిఆర్ఎస్ ప్రభుత్వమే ఉందని అప్పుడు పాలేరు కు నీళ్ళు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ చేసిన తప్పిదాలు బయట పడుతుండటంతో దానిని కప్పి పుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై గుడ్డ కాల్చి వేస్తున్నారని అన్నారు. గతంలో పంట నష్ట పరిహారం చెల్లించిన దాఖలాలు ఏమైనా ఉన్నాయా అని విమర్శించారు. జిల్లాలో ఉన్న కీలక బి ఆర్ ఎస్ నేతలు మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇప్పటి వరకూ మీరు జిల్లాకు చేసిన ఒక్క మంచి చెప్పాలని డిమాండ్ చేశారు. కరువుకు కారణం అయిన వారు కరువు గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్టు ఉందని వ్యాఖ్యానించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షపాత పార్టీ అని ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ఆరోపణలు చేయడం భాదాకరమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల నుండే ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు పరుస్తున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. పది ఏండ్లు గా ఒక ముఖ్యమంత్రే రాష్ట్రంలో ఇంజనీర్ గా ఉన్నారు అయినా ప్రాజెక్టులో నీళ్ళు ఎందుకు నింపలేకపోయారో అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తమ ఉనికి చాటుకోవడానికి బిఆర్ఎస్ అధినేత కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నిజంగా మీకు ప్రజలపై ప్రేమ ఉంటే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో అధికారం కట్టబెట్టే వారని అన్నారు. ప్రజలు ఇంకా బిఆర్ఎస్ మాటలు నమ్మే స్థితిలో లేరని ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సుఖంగా ఉన్నారని ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రసంగాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పి సి సి సభ్యులు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, పెంద్ర అంజయ్య, గడ్డం వెంకటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇంకా నిర్ణయంకాని ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి

**-మల్లు నందిని,ప్రసాద్ రెడ్డి మధ్య తీవ్ర పోటీ**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఎలక్షన్లు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇంకా కాంగ్రెస్ అభ్యర్థి సీటు ఖరారు కావడంలో కాంగ్రెస్ అధిష్టానం నల్లగుల్లాలవుతున్నారు.రేణుక చౌదరికి రాజ్యసభ ఇవ్వడంతో మరో సామాజికవర్గం వైపు మొగ్గు చూపుతోందని తెలుస్తుంది. మంత్రులు ఢిల్లీ చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. రేపో, మాపో ఖమ్మం అభ్యర్థి ఎంపిక చేయవచ్చునని సమాచారం,ఇప్పుడు కాంగ్రెస్ లో ఖమ్మం లోకసభ సీటుకు అభ్యర్థిని ఎంపిక చేయడం అధిష్టానానికి కత్తిమీదసాములాగా మారింది దీంతో తెలంగాణాలో అన్ని ఉన్న 17 లోకసభ స్థానాల్లో 16 స్థానాలకు అభ్యర్థుల ఎంపిక జరిగిన ఖమ్మం సీటు పెండింగ్ లో ఉంది మంత్రుల కుటుంబసభ్యులకు టికెట్ కావాలని పట్టుబట్టడంతో ఒకరి ఇస్తే మరొకరికి కోపం వస్తుందని అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్ అధిష్టానం ఎటూతేల్చుకోలేక పోతుంది తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న నాలుగు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు సోమవారం ఢిల్లీలో సమావేశమైన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఒక్క ఖమ్మం మినహా మిగతా మూడు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు సమాచారం ఖమ్మం విషయంలో మల్లు నందిని ,పొంగులేటి ప్రసాద్ రెడ్డి లమధ్య తీవ్ర పోటీ నెలకొనడం, ఇద్దరు కీలక మంత్రులు మధ్య అగ్గి రాజేసే అవకాశం ఉండటంతో ఎవరికీ సీటు ఇవ్వాలనే దానిపై మల్ల గుల్లాలు పడుతున్నారు. మంత్రుల మధ్య నెలకొన్న పట్టింపులు అధిష్టానానికి తలనొప్పిగా మారినట్లు తెలుస్తుంది ఒక సందర్భంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ కూడా రంగంలో ఉండటం వారి సామజిక వర్గానికి టికెట్ కావాలనే వత్తిడి నేపథ్యంలో పార్టీ మొగ్గు చూపినట్లు ప్రచారం జరిగింది వంకాయలపాటి రాజా కూడా తనకున్న పరిచయాల ద్వారా తన పేరు సిఫార్స్ చేయించుకున్నారు .. జట్టి కుసుమ కుమార్ కూడా ఖమ్మంలో పోటీ చేసేందుకు ఆసక్తి చూపారు .. అయితే కమ్మ సామజిక వర్గానికి చెందిన మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి కి రాజ్యసభ సీటు ఇవ్వడంతో తిరిగి ఖమ్మం సీటు మరో సామజిక వర్గానికి ఇచ్చేందుకు అధిష్టానం నిర్ణయించుకుందని సమాచారం,దీంతో మల్లు నందిని , పొంగులేటి ప్రసాద్ రెడ్డి ల మధ్య ఎవరికీ ఇవ్వాలనే విషయం తేల్చాల్సిఉంది ఖమ్మం సీటు ఎంపిక ఇప్పటికే రెండు మూడు సార్లు వాయిదా పడటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రియాంక గాంధీని ఖమ్మంకు ఆహ్వానించినట్లు తెలుస్తుంది %ా%ప్రియాంక ఖమ్మంలో పోటీచేసేందుకు అంగీకరిస్తే తమకు ఎలాంటి తలనొప్పులు ఉండవని అందరు కలిసి కట్టుగా పనిచేస్తారని అందువల్ల అధిష్టానం ఆదిశగా ఆలోచనలు చేయాలనీ సీఎం రేవంత్ రెడ్డి సైతం కోరినట్లు తెలుస్తుంది%ా%అయితే ప్రియాంక గాంధీ ఖమ్మంలో పోటీచేసేందుకు అంగీకరిస్తుందా లేదా అనే సందేహాలు ఉన్నాయి. బీఆర్ యస్ , బీజేపీ లు తమ అభ్యర్థులను ప్రకటించి ప్రచార రంగంలోకి దినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికలో జరుగుతున్న జాప్యంపై కాంగ్రెస్ శ్రేణులు సైతం నిరాశతో ఉన్నాయి అధికారంలో ఉన్న అభ్యర్థి ఎంపిక పై ఎదురు చూపులు తప్పడంలేదని అంటున్నారు.

# కేసీఆర్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు

**– టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతవల్లే కరువు పరిస్థితులు మళ్లీ వచ్చాయని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడటం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పంట వాడిపోవడానికి, ఎండిపోవడానికి కూడా తేడా తెలియని పెద్ద రైతు మన కేసీఆర్ అన్నారు. జనగామ జిల్లాలో 1 లక్షా 80 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా, అందులోని లక్ష ఎకరాల వరిపంట వారం రోజుల్లో కోయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఎక్కడా కరంటు పోవడం కారణంగా గుంట భూమి కూడా ఎండిపోలేదన్నారు. వాస్తవ పరిస్థితులు ఇట్లా ఉంటే కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి కేసీఆర్ పొలంబాట అని కొత్త కథ మొదలు పెట్టాడన్నారు. అధికారం లేకపోయేసరికి కేసీఆర్ కు రైతులు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా ఉందని సుధాకర్ గౌడ్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసిన సంగతి ఇంకా రైతులు మరిచిపోలేదన్నారు. జనగామలో 190 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, పంటలెండిపోతే, కొనుగోలు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని కేసీఆర్ తెలుసుకోవాలన్నారు. 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని కేసీఆర్ అవాస్తవాలు చెబుతున్నారు, ఆ రైతుల వివరాలు ఇవ్వాలని బండి సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కంటే ఇపుడే కరెంటు సరఫరా బాగున్నదని, 24 గంటల కరెంటు అంతటా ఇస్తున్నామని, ఎక్కడైనా రాలేదని కేసీఆర్ నిరూపిస్తారా ? అని సుధాకర్ గౌడ్ సవాల్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే కేసీఆర్ అవాస్తవాలు ప్రచారం చేస్తూ, బద్నాం చేస్తున్నారని, ఇది మంచి పద్దతి కాదని బండి సుధాకర్ గౌడ్ హితవు పలికారు.


# సంక్షేమ శాఖలో పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీల బిల్లులను విడుదల చేయాలి

**-సంక్షేమ హస్టల్లలోని సమస్యలను వెంటనే పరిష్కారించాలి**
**– జిల్లా కన్వీనర్ పట్ల మధు**



**తరంగాలు /డోర్నకల్**


రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ శాఖలో పెండింగ్‌లో ఉన్న మెస్,కాస్మెటిక్ చార్జీలను విడుదల చేయాలని జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా %వాఖీ×% ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ అధికారి బాల రాజు గారికి వినతిపత్రం అందజేసినారు. ఆయన మాట్లాడుతూ. గత 9 నెలలుగా ప్రభుత్వం డైట్ బిల్లులు ఇవ్వడం లేదనీ,డైట్ బిల్లులు ఇవ్వకుండా సంక్షేమ వసతి గృహాలను ఎలా నిర్వహించాలని ప్రశ్నించారు. బిల్లుల మంజూరు కేవలం తెల్ల పేపర్లలో చూసుకోవడానికే కనిపిస్తున్నాయనీ, సంక్షేమ వసతి గృహాల అధికారుల అకౌంట్లలో డబ్బులు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వని కారణంగా సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందించడానికి వసతి గృహాల అధికారుల దగ్గర డబ్బులు లేని కారణంగా రెగ్యులర్ మెనూ ఇంప్లిమెంట్ చేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయనీ, పౌష్టిక విలువలు లేని ఆహారం కారణంగా విద్యార్థుల ఆరోగ్యం కుంటు పడుతుందన్నారు. ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్నా బిల్స్ చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిదర్శనం అన్నారు. 7 వేల కోట్లకు పైగా స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలున్నాయనీ, విద్యా సంవత్సరం పూర్తి కావస్తోందనీ ఇప్పటికే ట్యూషన్ ఫీజులు చెల్లించని కారణంగా ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయనీ అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వమే వేసవి సెలవుల్లో ఎప్ సెట్ మరియు నీట్ కోచింగ్ ఇవ్వాలని, ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు మెడిసిన్,బిడీఎస్, అగ్రికల్చర్ బీఎస్సీ వంటి కోర్సులు చదవలేక పోతున్నారనీ కార్పోరేట్ ప్రమాణాలతో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు, స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్,జిల్లా నాయకులు గుండ్ల రాకేష్,యం.డి హస్మ,మహేష్,వినయ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు




తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# పెళ్లికానుకగా కుట్టు మిషన్ బహుకరణ

- తల్లిదండ్రులను కోల్పోయిన గిరిజన బిడ్డకు అండగా సమ్మిగౌడ్ ఫౌండేషన్
-జీవన భృతి కల్పించడమే లక్ష్యంగా కుట్టు మిషన్ అందజేసిన -చిలువేరు సమ్మయ్య గౌడ్
-తల్లితండ్రులు లేని బిడ్డకు అండగా ఉండి వివాహ వేడుకను ఘనంగా నిర్వహించిన బడి తండా వాసులు







**తరంగాలు/కేసముద్రం:** కేసముద్రం పట్టణం బడి తండాకు చెందిన రేష్మ- దేవా దంపతుల రిసెప్షన్ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ అయిన గిరిజన బిడ్డ రేష్మ కు పెళ్లి కానుకగా కుట్టు మిషన్ బహుకరించి అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. తల్లిదండ్రులను కోల్పోయిన గిరిజన బిడ్డ రేష్మ వివాహానికి తండావాసులు అందరూ వారికి తోచిన సహాయార్థం అందజేసి తన వివాహ వేడుకను ఘనంగా జరిపించి ఉదారతను చాటుకున్నారు. అంతేగాక పలువురు పెద్దలు వారికి తోచిన సహాయాన్ని అందజేసారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రేష్మ ఆర్థికంగా బలపడానే ఉద్దేశంతో తన కాళ్లపై తాను నిలబడి ముందు చూపుగా తను ఎదగాలనే ఆలోచనతో జీవితంలో తనకంటూ ఒక పని కల్పించాలనే సేవా భావంతో జీవన భృతిగా ఉంటుందని కుట్టు మిషన్ ను బహుకరించడం పేదల పక్షాన తాను అందిస్తున్న సేవలు సహాయానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నాయని అన్నారు. సేవాగుణం కలిగిన సమ్మయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రిసెప్షన్ వేడుకలో వీరితోపాటు చిట్ల సంపత్,అజ్మీర రమేష్, వాంకుడోత్ రాజా నాయక్,కొండేటి కళాధర్, ఆయుబ్ ,ఖాన్,గొట్టం రమేష్,భానోత్ బాలు, నాయక్,వాంకుడోత్ సీతారాం, భూక్య బిచ్చు, బానోత్ చక్రు,భూక్య దుశ్యంత్,భానోత్ రమేష్,బానోత్ మారుతి, గుగులోత్ విజయ్,రవి నాయక్, భరత్,భానోత్ వీరన్న, బడి తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ నాయకుల సమావేశంలో పాల్గొన్న

-మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ , ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య






**తరంగాలు / మహబూబాబాద్** మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణంలో అర్బన్ అధ్యక్షులు దొడ్డ డానియల్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ లెవల్,నాయకులు కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ మరియు ఇల్లందు శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య పాల్గొన్నారు.అనంతరం కార్యకర్తలకు,నాయకులకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చే విధంగా సైనికుల్లా పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మున్సిపాల్ చైర్మన్ డి.వెంకటేశ్వర్లు,పట్టణ ప్రధాన కార్యదర్శులు సుదర్శన్ కోరి,జాఫర్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుమిత్ మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# లక్ష్మయ్య ను పరామర్శించిన మాలోత్ నెహ్రూ నాయక్

**తరంగాలు/ డోర్నకల్** కురవి మండలం నల్లెల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ నెంబర్ రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాలోత్ నెహ్రు నాయక్ వారి వెంట జిల్లా నాయకులు గుగులోతు లాలు నాయక్ మండల నాయకులు ఎడ్ల వెంకన్న తదితరులు నాయకులు పాల్గొన్నారు.





# మరిపెడ పిహెచ్ సి ఆకస్మిక తనిఖీ



**తరంగాలు /మరిపెడ** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ మురళీధర్ సోమవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న రికార్డులు ల్యాబ్ ఫార్మసీ పరిశీలించారు. వేసవికాలంలో వడదెబ్బ నుండి ప్రజలకు అవగాహన కల్పించే కరపత్రాలు విడుదల చేశారు. వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, శోభారాణి లక్ష్మి, బాలాజీ,సుధాకర్, సుందరి, మమత,ల్యాబ్ అసిస్టెంట్ అనిత, సోములు పాల్గొన్నారు.

# మీడియా విలువలు కాపాడాలి గాడిపెల్లి యాదగిరి

-జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా-చెలమల్ల కిరణ్.



మీడియా జర్నలిస్టులు జర్నలిజం లో వస్తున్న మార్పులకు అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, మీడియా విలువలను కాపాడడానికి కృషి చేయాలని డోర్నకల్ నియోజకవర్గస్థాయి ఎలక్ట్రానిక్ మీడియా విభాగం గౌరవ అధ్యక్షులు గాడిపెల్లి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గ స్థాయి ఎలక్ట్రానిక్ మీడియా విభాగం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఎన్నికల పరిశీలకులుగా గాడిపెల్లి యాదగిరి,చిమ్ముల సాయిరెడ్డి వ్యవహరించారు.ఎన్నికల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నిక కాబడిన అధ్యక్షులు చెలమల్ల కిరణ్ మాట్లాడుతూ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,తన ఎన్నికకు సహకరించిన డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. కాగా ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా భయ్యా నాగరాజు,మంద ప్రకాష్,ప్రధాన కార్యదర్శి గా గండి విష్ణు, సహాయ కార్యదర్శులుగా చిమ్ముల సాయిరెడ్డి,దొంతు సృజన్,కోశాధికారి గా సుధాకర్ మరియు ఈ.సీ మెంబర్లుగా వీరాంజీ , జె.వెంకటేశ్వర్లు, పత్తి ప్రభాకర్,వెంకటనారాయణ ,సంజీవ ,నవీన్, నగేష్,కోల యాకయ్య,అనీల్,మహెందర్,సర్వేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ ,సతీష్, సురేందర్, రమేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిద్రలేచిన కుంభకర్ణుడు కేసీఆర్

-రైతుబంధు పేరుతో కోట్ల రూపాయల స్కాం
-ప్రాజెక్టుల పేరుతో దోపిడీ
-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** 10 సంవత్సరాల కాలంలో కుంభకర్ణుడిల అందిన కాడికి దోచుకుని ఇప్పుడే కేసీఆర్ నిద్రలేచారని ఎద్దేవా చేశారు. సోమవారం హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ...ప్రజలను మోసం చేయడానికే దేవరుప్పుల కి వచ్చాడనీ అన్నారు.గ్రౌండ్ లెవెల్ వాటర్ ద్వారా 78 శాతం పంటలు,కాల్వలు,ప్రాజెక్టుల ద్వారా 22 శాతం పంటలు మాత్రమే పండిస్తారు అని శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు. రైతుబందు పేరుతో కోట్ల రూపాయల స్కామ్ చేశారని,గత 6 నెలల నుంచి కుంభకర్ణుని లాగా ఫామ్ హౌస్ లో నిద్రపోయి తనకు లభించిన అత్యుత్తమ రాజ్యాంగ పదవిని అవమానించి ఫామ్ హౌస్ కే పరిమితమై పరిపాలన మరిచిన వ్యక్తి పంటలు ఎండటానికి కారణం అయ్యాడు.మీరు చేసిన పాపాలు ముందు చూపు లేకుండా కనీసం పరిజ్ఞానం లేకుండా ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడి రైతులకు తీవ్ర నష్టం కలిగించటం వల్ల ఈరోజు రైతుల పంటలు ఎండి పోవడానికి కారకులు మీరు కాదా! అని ప్రశ్నించారు. సీఎం పదవిలో ఉండగా మీరు ఏ రోజైనా ప్రత్యక్షంగా రైతుల సమస్యలు,రైతు కూలీల సమస్యలు పరీక్షించుట కొరకు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యటించారా...?గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు మీ పాలనపై,మీ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య బద్ధంగా తీర్పు ఇవ్వగా దాన్ని గౌరవించకుండా ప్రభుత్వాన్ని బజారుకీడుస్తానని అనడం ఎంతవరకు సమంజసం.గ్రౌండ్ లెవెల్ వాటర్ ద్వారా 78 శాతం పంటలు,22 శాతం మాత్రమే కాల్వ,ప్రాజెక్టుల ద్వారా పంటలు పండిస్తారు.మీ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు ఎక్కడి కక్కడ ఆగిపోయాయి. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను పార్టీ మారడం దొర అహంకారంతో గుంట నక్కలు గా చిత్రీకరించడం నీ అవివేకానికి నిదర్శనం. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా విమర్శించడం సమంజసమేనా...?గత ప్రభుత్వ హయాంలో మీకు సరిపడు మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకులను బెదిరించి ప్రలోభాలకు గురి చేసి వారిని మీ పార్టీలో చేర్చుకున్న వ్యక్తి ఈరోజు ఆ విధానాలను మాట్లాడడం సరియేనా అనేది నీ విజ్ఞతకు వదిలేస్తున్నాము. కెసిఆర్ నీకు మతిభ్రమించి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద,మా నాయకుల మీద కోస్తున్నావని , ఇప్పటికైనా నీ బుద్ధి మార్చుకోకుంటే ప్రజలు నీ పార్టీని రాష్ట్రంలో లేకుండా చేస్తారనీ హెచ్చరించారు . అధికారం పోయేసరికి బాధలో భవిష్యత్తులో కటకటాల పాలు కావాలసి వస్తుందని భయంతో యాత్రలు అనే పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రజల ముందుకు వస్తున్నారు. యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. మీకు రాబోయే రోజుల్లో వారు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ ప్రకారం 2014 నుంచి 2022 వరకు 6,130 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వారికి ఎలాంటి ఆర్థిక సాయం అందించలేదు. ఈరోజు అధికారంలో లేకపోయేసరికి రైతులు గుర్తుకొచ్చారా? అధికారంలో ఉన్నప్పుడు రైతుల ఆత్మహత్యలపై ఎందుకు స్పందించలేని ప్రశ్నించారు. ఖబర్దార్ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులారా కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లి బదనాం చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మారేన్ని రవీందర్ రావు,వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు,వరంగల్,హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకటరెడ్డి,బొంపెల్లి దేవేందర్ రావు,ఎల్డిఎం కుందూరు వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ,టీపీసిసి మాజీ జనరల్ సెక్రటరీ మర్నేని వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కందుకూరి పూర్ణచందర్,కృష్ణరెడ్డి, రతన్ రావు,పోలపల్లి బుచ్చిరెడ్డి, కీమా నాయక్ తో పాటు వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పోందిన

# పోలీస్ అధికారుల సేవలు మరువద్దు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ




**తరంగాలు ప్రతినిధి/వరంగల్** నాలుగు దశాబ్దాల కాలం పాటు పోలీసు శాఖలో విధులు నిర్వహించిన, శాంతి భద్రతలు పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించి పదవి విరమణ పోందుతున్న పోలీస్ అధికారులు సేవలు నేటి తరం పోలీసులు మరువద్దని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ సోమయ్య, ఎస్సై రుక్మాచారి, ఆర్ఎస్ఐ దాసు నాయక్, ఏఎస్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, ప్రసాద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదవీ విరమణ పోందిన పోలీస్ అధికారుల ప్రస్తుత స్థితిగతులను అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్లిష్ట సమయాల్లో తమ కుటుంబాలకు దూరంగా వుంటూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అలనాటి పోలీస్ అధికారులు నేటి తరం పోలీస్ అధికారులకు అదర్శంగా నిలుస్తారని, పదవీ విరమణ పోందిన తరువాత కుడా సమాజం నుండి గౌరవాన్ని పోందేవారు కేవలం పోలీస్ అధికారులు మాత్రమేనని, పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తప్పసరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద కనబరచాలని, నిరంతరం వ్యాయము, యోగా సాధన చేయాలని, పదవీవిరమణ అనంతరం ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక లబ్దిని ప్రణాళికబద్దంగా పోదుపు చేసుకోంటూ కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి బారీ, అదనపు డిసిపిలు రవి,సంజీవ్,సురేష్‌కుమార్, ఏ.ఓ రామకృష్ణ, ఎసిపి అనంతయ్య, అర్.ఐలు శ్రీధర్, శ్రీనివాస్, స్వర్జన్ రాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ గౌడ్ తో పాటు ఇతర పోలీస్,పరిపాలన సిబ్బంది పాల్గోన్నారు.

# మోత్కూరి రాము కి ఉగాది పురస్కారం

-ప్రశంసా పత్రం అందజేసిన గాయత్రి బ్రాహ్మణ సంఘం సభ్యులు
-కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ మోత్కూరి రాము



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

వరంగల్ కీర్తినగర్ కాలనీలో రాభోయే తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రిపబ్లిక్ డే రోజు హన్మకొండ కలెక్టరేట్ ద్వారా ప్రశంసా పత్రం అందుకున్న తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ మోత్కూరి రాము కి ప్రశంసా పత్రం అందజేసినారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ శర్మ నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోత్కూరి రాము మాట్లాడుతూ ఉగాది పురస్కారం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రశంసా పత్రం అందజేసిన గాయత్రి బ్రాహ్మణ సంఘం కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ,బ్రాహ్మణసంఘం రాష్ట్ర నాయకులు , తదితరులు నమిలికొండ కిరణ్,అధ్యక్షులు చెప్పాల శరత్ బాబు పాల్గొన్నారు .

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-డిఆర్డిఏ డిఆర్డిఓ కౌసల్య దేవి





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఎ డిఆర్డిఓ కౌసల్య దేవి తెలిపారు. సోమవారం మండలంలోని ఇల్లంద గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో బృందావన మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా వ్యవసాయ అధికారి ఉష దయల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి డిఆర్డిఓ కంసల్య దేవి మాట్లాడుతూ... రైతులు ఇసుక, మట్టి, తాలు లేకుండా నాణ్యత గల ధాన్యాన్ని తీసుకొని వచ్చి నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి డిపిఎం భవాని, ఎంపీడీవో వెంకటరమణ, ఏపీఎం వేణు, సీసీలు గోలి కొమురయ్య,, రమేష్, అనిల్ , కార్యదర్శి రామారావు,మండల అధ్యక్షులు అరుణ, సహాయ కార్యదర్శి తుల్లా శ్రావణి, కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, రేవతి, బోయిన రజిత ,బొమ్మెర పద్మ, గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మౌనిక, నజీమా, స్వప్న , మార్కెట్ కార్యదర్శులు వివోఏలు కత్తి స్రవంతి, పద్మ, రమ్య, శోభ ,ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్

(మొదటి తరువాయి)

భవ్య సిమెంట్ ఓనర్ ఆనంద్ ప్రసాద్ నుంచి రూ. 70 లక్షలు సీజ్ చేశామని రాధాకిషన్ రావు వెల్లడించారు. అటు దుబ్బాక ఎన్నికల సమయంలో రఘునందన్ రావు, ఆయన బంధువుల నుంచి రూ. కోటి సీజ్ చేశామని ఆయన తెలిపారు. ఇక మునుగోడు బై పోల్ సమయంలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అనుచరుల వద్ద రూ. 3.50 కోట్లు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు స్టేట్మెంట్ ఇచ్చారు. ప్రణీత్‌రావు సమాచారం ఇవ్వడంతోనే నగదు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ఈ మేరకు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నాం

# పార్టీ మారుతున్నట్లు వస్తున్న వదంతులను నమ్మొద్దు

-ఫేర్ బాబు మోహన్ అనే పేరు ఉంది
-వరంగల్ తోనే నా అనుబంధం నా బాల్యమంతా ఇక్కడే
-ప్రజాశాంతి పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి బాబు మోహన్




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ తో నాకు విడదీయలేని అనుబంధం ఉందని.. నా బాల్యమంతా ఇక్కడే సాగిందని ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ ఎంపీ అభ్యర్థి బాబు మోహన్ అన్నారు. ములుగు రోడ్డులోని హెరీటల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను పార్టీలో చేరిన రోజే ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ నన్ను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు. తెలంగాణ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులుగా కూడా కొనసాగుతున్నానన్నారు. నేను పుట్టింది, పెరిగింది. నా బాల్యమంతా వరంగల్ తోనే ముడివడి ఉందన్నారు. నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నానని, ప్రజా శాంతి పార్టీ అభ్యర్థిగానే బరిలో నిలుస్తున్నానన్నారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న వదంతులను నమ్మవద్దన్నారు. ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వరంగల్ ప్రజలకు సేవ చేసేందుకే మీ ముందుకు వస్తున్నట్లు ప్రకటించారు. 25 సంవత్సరాలుగా పాలిటిక్స్ లో ఉన్నప్పటికీ ఏనాడు ఒక్క అబద్ధం ఆడలేదన్నారు. బీజేపీకి వెట్టి చాకిరి చేశాను. ఎంతో మందికి సభలు నిర్వహించాను.బాబు మోహన్ కు ఫేర్ అనే పేరు ఉందన్నారు. పేద విద్యార్థులకు ఉచిత హాస్టల్లు,విద్య అందిచడమే కేఏ పాల్ యొక్క ఉద్దేశ్యమని ఈ సందర్భంగా బాబు మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా శాంతి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాదాన్ని అడ్డుకోవడమే లక్ష్యం

-అందుకే కాంగ్రెస్‌లో చేరామన్న కడియం



**తరంగాలు-హనుమకొండ,**



భాజపా మతోన్మాదాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లౌకికవాదాన్ని నిలబెట్టుకోవాలనే ఆ పార్టీలో చేరినట్లు చెప్పారు. తన కుమార్తె కావ్యతో కలిసి హనుమకొండలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అధికార పార్టీలో చేరినట్లు కడియం తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మరోసారి మోసం చేసేందుకే భారాస అధినేత కేసీఆర్ వస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ఆయనకు ఏటీఎంలా మారిందన్నారు. భారాస ప్రభుత్వ హయాంలో రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలో వచ్చిన కరవుకు గత ప్రభుత్వమే కారణమన్నారు. ఆ పార్టీ నేతలు ధర్నా చేస్తే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు.

# వరంగల్ లో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**





వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగరడం ఖాయం అని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి,బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ లో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అధ్యక్షతన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ విజయానికి తయారీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ హాజరైయ్యారు. బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ 2014 నాటికి తెలంగాణలో 2511 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉంటే మోడీ వచ్చిన తర్వాత 9 ఏళ్ల కాలంలో 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇంకా 2269 కిలోమీటర్ల జాతీయ రహదారులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కరీంనగర్ నుండి వరంగల్ కు, వరంగల్ నుండి యాదాద్రి కి ఫోర్ లైన్ జాతీయ రహదారి విస్తరణ,స్మార్ట్ సిటీస్ మిషన్ ద్వారా వరంగల్ పట్టణంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం 250 కోట్లు మంజూరు చేసిన మోడీ ప్రభుత్వం. హెరిటేజ్ సిటీ కింద వరంగల్ కు 32 కోట్లు విడుదల చేసిందన్నారు. అమృత్ పథకం కింద వరంగల్ 273. 58 కోట్లు మంజూరు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా వరంగల్ కు 7096 ఇల్లు మంజూరు చేశారని అన్నారు.కాజిపేట్ టు విజయవాడ మూడో లైన్, ఆదర్శ రైల్వే స్టేషన్లో కింద వరంగల్ కాజీపేట జంక్షన్ అభివృద్ధి. 521 కోట్లతో కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు, తద్వారా ఎంతోమందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. కాంగ్రెస్ పాలనలో కిరోసిన్తో దీపాలు పెట్టుకునే దుస్థితి నుండి, ప్రధానమంత్రి సౌభాగ్య యోజన పథకం ద్వారా తెలంగాణలో ఐదు లక్షల 15 వేలకు పైగా కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానిదన్నారు. ఇంటి ఆడబిడ్డల పరిస్థితి అర్థం చేసుకొని ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీది అన్నారు. వరంగల్ కెఎంసిలో నిర్మించినటువంటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, కాకతీయుల వారసత్వ సంపదకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీది అన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని అన్నారు. మనం గెలవబోయే ఈ స్థానం ప్రజల గెలుపుగా బీజేపీ పార్టీ కార్యకర్తల విజయంగా చరిత్రలో నిలుస్తుందనీ అన్నారు.

**బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ:**

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పై అసత్య అబద్ధపు ప్రచారం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కింది అన్నారు. వరంగల్ బిజెపికి కంచుకోట అన్నారు.1984లో బిజెపి పార్టీ పుట్టిన మొట్టమొదటి ఎన్నికల్లోనే వరంగల్ ఎంపీ స్థానాన్ని గెలిచినా చరిత్ర బీజేపీ ది. 1984 ఫలితాలే మళ్లీ 2024లో రిపీట్ అవుతాయి. బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ మంచి అభ్యర్థి.మొన్నటి అసెంబ్లీలో అంతటి త్రిముక పోరులో కూడా వరంగల్ పార్లమెంటులోని అసెంబ్లీ స్థానాల్లో బిజెపికి మంచి ఓట్లు ప్రజలు వేశారు.కచ్చితంగా వరంగల్ పార్లమెంట్ ఎంపీ స్థానం గెలిచి తీరుతాం. ప్రపంచం మెచ్చిన నాయకుడు మోడీ నాయకత్వంలో 400 సీట్లు కచ్చితంగా సాధిస్తాం. అయోధ్య రామ మందిరాన్ని దేశ ప్రజలకు మోడీ గిఫ్ట్ గా ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వరంగల్ ఎంపీ స్థానాన్ని మేము వరంగల్ ప్రజల తరఫున గిఫ్ట్ గా ఇస్తామన్నారు. స్టేషన్ ఘనపూర్, వర్ధన్నపేటలో పోటీ చేసిన చరిత్ర ఆరూరి రమేష్ కు ఉన్నది.వరంగల్ పశ్చిమ వరంగల్ తూర్పు పరకాలలో బిజెపి మెజారిటీ ఓట్లను మొన్నటి అసెంబ్లీలో సంపాదించింది.పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పట్టడానికి సిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రణాళిక, ప్రచారం విషయంలో బిజెపి శ్రేణులు సన్నద్ధంగా ఉండాలి. దేశ భవిష్యత్తు కోసం మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలి. విద్యావంతులు, ఉద్యోగస్తులు, యువత, మహిళలు బిజెపి వైపు చూస్తున్నారు. వరంగల్ పార్లమెంటులో గత 10 ఏళ్లల్లో కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేసింది. హృదయ్, స్మార్ట్ సిటీ, అమృత్ పథకాలు, జాతీయ రహదారులు, పట్టణ అభివృద్ధి, గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు పల్లె ప్రకృతి వనాలు, ఇలా అనేకం నేరుగా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు కేటాయించింది.ఈ సమావేశంలో బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి డా.వి.మురళీధర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, వన్నల శ్రీరాములు, బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, రావుల కిషన్, దొంతి దేవేందర్ రెడ్డి, పార్లమెంట్ కన్వినర్ టి.కుమారస్వామి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు బైరి లక్ష్మి, రావుల కోమల, చాడ స్వాతి, గుజ్జుల వసంత, దాస్యం అభినవ్ భాస్కర్, జిల్లా పదాధ్దికారులు, డివిజన్ అధ్యక్షులు, ఇంఛార్జిలు,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# కిందికి లాగాలని ప్రయత్నించేవారూ ఉన్నారు




బాలీవుడ్‌లో ముక్కుసూటిగా మాట్లాడే నటీమణుల్లో రవీనా టాండన్ ఒకరు. తను అగ్ర నటిగా ఉన్ననాటి సమయం.. అప్పటి రాజకీయాలు.. బాలీవుడ్ సంప్రదాయాలు.. ఇలా పలు విషయాలపై తాజాగా ఓ ఛానెల్లో మాట్లాడారు. '90లలో నటీనటుల మధ్య పోటీ తీవ్రంగా ఉండేది. సెట్లో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండేది. హీరోహీరోయిన్ల నటన, అ్ఘ÷ర్లు, వివాదాల గురించి చెప్పుకుంటూ ఒకర్నొకరు ఆట పట్టించుకునేవారు. అంతవరకైతే ఫర్వాలేదు. కొన్నిసార్లు ఇది శృతి మించి పోయేది. తమ కెరీర్ పట్ల అభద్రతా భావంతో ఉండేవాళ్లు, ఇతరుల విజయాన్ని ఓర్వలేకపోయేవాళ్లు కొందరు ఇతరుల్ని కిందికి లాగాలని ప్రయత్నించేవాళ్లు. దానికోసం వాళ్ల బాయ్‌ఫ్రెండ్ లేదా గర్ల్‌ఫ్రెండ్‌ని ప్రయోగించేవాళ్లు. పరిశ్రమలో పోటీ ఉండటం సహజమే కానీ ఇదేం పద్ధతి? గాసిప్స్, అనవసర రాజకీయాలతో పాపులర్ కావాలనుకోవడం ఏంటి? కొన్నిసార్లు ఇలాంటి పరిస్థితి నేనూ ఎదుర్కొన్నా. అయితే నాకు తెలిసి ఉద్దేశపూర్వకంగా ఎవరితో ఇలా ప్రవర్తించలేదు. ఎవరి మనసూ గాయపరచలేదు. ఎవరినీ సినిమాలోంచి తీసేయించాలని ప్రయత్నించలేదు. నాకు తెలియకుండా అలా జరిగితే క్షమాపణ చెప్పడానికి ఇప్పటికీ సిద్ధమే' అని చెప్పుకొచ్చారు.

# కలెక్షన్లలో దూసుకుపోతున్న టిల్లుస్క్వేర్



టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ కాంపౌండ్ నుంచి వచ్చిన ప్రాజెక్ట్ డీజే టిల్లు సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు స్క్వేర్ ఇటీవలే దిడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తుంది. నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం మార్చి 29న విడుదలై ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ చిత్రం ఓపెనింగ్ వీకెండ్‌లో రూ.68.1 కోట్లు వసూళ్లు రాబట్టి.. రూ.50 కోట్ల క్లబ్‌లోకి ఎంటరయ్యే దిశగా వెళ్తుంది. మూడు రోజుల థ్రియాట్రికల్ జర్నీలో కలెక్షన్ల విషయంలో నైజాం ఏరియా కీలక పాత్ర పోషించిందనే ట్రేడ్ విశ్లేషకుల అంచనా. ఆదివారం ఒక్కరోజే టిల్లు 2 నైజా ఏరియాలో రూ.3.30 కోట్లు రాబట్టింది. నైజాంలో మూవీ మొత్తం వసూళ్లు రూ.10.50 కోట్లు.. ఓ వైపు ఐపీఎల్ మేనియా కొనసాగుతున్నా ఓపెనింగ్ వీకెండ్‌లో రూ.10 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయి తన స్టామినా ఏంటో మరోసారి రుజువు చేస్తున్నాడు సిద్దు జొన్నలగడ్డ. టిల్లుకు మాస్ ఆడియెన్స్ ఏ రేంజ్ లో కనెక్ట్ అయ్యారో తాజా వసూళ్లు చెప్పకనే చెబుతున్నాయి. ఈ మేనియా ఇలాగే కొనసాగితే టిల్లు 2 అతి త్వరలోనే రూ.100 కోట్ల క్లబ్‌లోకి ఎంటరవడం పక్కా అని అర్థమవుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మించిన ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటించారు. లకైమాక్స్ షాకింగ్‌గా ఉండటమే కాదు.. ప్రేక్షకులంతా స్టన్ అవడం గ్యారంటీ అని సిద్దు ముందుగా చెప్పినట్టుగానే ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేసినట్టు ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది

# కెరీర్‌లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నా విజయ్ దేవరకొండ ఇంటర్వ్యూలో చిరంజీవి



తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ వేడుకలు హైదరాబాద్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి నటుడు విజయ్ దేవరకొండ గెస్ట్‌లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ చిరంజీవిని ఇంటర్వ్యూ చేశారు. కెరీర్‌లో ఆయన ఎదుర్కొన్న విమర్శలు, కుటుంబం గురించి పలు ప్రశ్నలు అడిగారు. దీనికి చిరు ఆసక్తికర జవాబిచ్చారు. కెరీర్ పరంగా ఈ స్థాయికి రావాలని ఎన్నో కలలు కన్నా. అయితే ఇప్పుడు నేను అనుభవిస్తున్న స్టార్‌డమ్ ఒక్కరోజులో మొదలైంది కాదు, ఒక్క రోజులో వచ్చింది కాదు. స్కూల్, కాలేజీ రోజుల్లో నాటకాలు వేసేవాడిని. అప్పట్లో బెస్ట్ యాక్టర్‌గా అవార్డు అందుకున్న రోజులున్నాయి. తోటి విద్యార్థులు నాపై ప్రశంసలు కురిపించేవారు. వారి మాటలు విని నేనెంతో గర్వపడేవాడిని. నటుడిగా మారాలనే బీజం అప్పుడే పడింది. సెలబ్రిటీ అయితే అందరూ మనల్నే చూస్తారని అర్థమైంది. దాని కోసం వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు అడుగులు వేశా. నా ఎదుగుదల వెనుక కష్టంతో పాటు జయాపజయాలు, విమర్శలు ఇలా చాలానే ఉన్నాయి. అవన్నీ దాటుకుని ఇప్పుడు ఈ హోదాలో ఉన్నా. కెరీర్‌లో తొలి అడుగులు వేసే సమయంలో.. మనం రాణించగలమా? లేదా అని బిక్కుబిక్కుమని ఉంటాం. అలాంటి సమయంలో సానుకూల వాతావరణం ఉన్న చోటే ఉండాలి. నేను అప్పటికి సినిమాల్లోకి రాలేదు. మద్రాస్‌లో ఉన్నప్పుడు స్నేహితుడితో కలిసి పాండిబజార్ వెళ్లా. అక్కడి వాళ్లు నన్ను చూసి.. ఏంటి సినిమాల్లో చేయడానికి వచ్చావా? హీరో అవుతావా?అని హేళన చేశారు. వాళ్ల మాటలు విని ఎంతో బాధపడ్డా. ఆ సంఘటన తర్వాత నేను మళ్లీ అక్కడికి వెళ్లలేదు. నెగెటివిటీ ఉన్న చోటికి వెళ్తే మనం మరింత కుంగుబాటుకు గురి అవుతాం. నా కుటుంబానికి నాన్నే ఫ్యామిలీస్టార్. ఒక కుటుంబాన్ని ఎలా చూసుకోవాలనే దాన్ని ఆయన నుంచే నేర్చుకున్నా. మా అమ్మకు ఐదుగురు చెల్లెళ్లు. మా తాతయ్య చనిపోయాక.. నాన్నే వారి బాధ్యత తీసుకుని వచ్చిన జీతంలోనే వారికి పెళ్లిళ్లు చేశారు. మా కుటుంబంలో ఎవరు ఎంత ఎత్తుకు ఎదిగినా.. పలు సందర్భాల్లో అందరూ ఒకచోట కలిసేలా నేనూ సురేఖ ఎ÷-లాన్ చేస్తుంటాం. అలా కలవడం వల్ల మనలో ఉండే చిన్న చిన్న మనస్పర్థలు తొలిగిపోతాయని మా నమ్మకం. నేను మనసుకి ఆహ్లాదానిచ్చే చిత్రాలు చూస్తుంటా. చెబితే నవ్వుతారు కానీ.. నాకు 'మిక్కీ హౌస్' కామిక్ చిత్రాలు చూస్తా. జాకీ చాన్ చిత్రాలను ఎక్కువగా చూస్తాను. ÷ూ ఇంట్లో వాళ్లు గదుల్లో లైట్స్ అన్ని ఆన్ చేసి వెళ్లిపోతుంటారు. నేనే వాటిని ఆఫ్ చేస్తుంటా. వేడి నీళ్ల కోసం గిజర్ ఆన్ మర్చిపోతారు. వీటన్నింటికి సంబంధించి నా ఫోన్‌లో యాప్ పెట్టుకున్నా. చరణ్ ఉదయాన్నే బ్యాంకాక్ వెళ్లాడు. తన ఫ్లోర్‌లో లైట్స్ అన్ని వేసి వెళ్లిపోయాడు. వాటన్నింటినీ నేను వెళ్లి ఆఫ్ చేశా. షాంపూ అయిపోతే ఆ బాటిల్‌లో నీళ్లు పోసి వాడుతుంటా. సోప్ చివరకు వచ్చాక.. చిన్న చిన్న ముక్కలన్నింటినీ ఒకటిగా చేసి వాడుతుంటా. దీన్నే మధ్యతరగతి మెంటాలిటీ అంటారు. మనిషికి పొదుపు చేయడం చాలా అవసరంఅంటే సరదాగా చెప్పేశారు.

# ఆ డెడికేషన్‌కి షాక్ అయ్యా..



పుష్ప, యానిమల్ సినిమాలతో నేషనల్ క్రష్‌గా అవతరించింది రష్మిక మందన్నా. ఇప్పటివరకూ హీరో ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూ తన నటనతో, అందచందాలతో సినిమాలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ అందాలభామ.. త్వరలో లేడీ ఓరియెంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ సినిమా పేరు 'ది గార్ల్ ఫ్రెండ్'. ఇటీవలే షూటింగ్ కూడా మొదలైంది. ఈ షెడ్యూల్ లో పలువురు పాపులర్ యాక్టర్లతోపాటు రష్మిక కూడా జాయిన్ అయ్యింది. ఈ సినిమాకు దర్శకుడు రాహుల్ రవీంద్రన్. రీసెంట్‌గా రాహుల్ అభిమానులతో ఇంటరాక్ట్ అవుతూ 'ది గార్ల్ ఫ్రెండ్' సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు. 'ఈ సినిమా నా కెరీర్‌కే కాదు. రష్మిక కెరీర్‌కు కూడా ప్రత్యేకం. టీజర్‌ని ఈ నెల 5న రష్మిక పుట్టినరోజు కానుకగా విడుదల చేయనున్నాం. అంతేకాదు, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. పైగా అన్ని భాషల్లో రష్మిక సొంతంగా డబ్బింగ్ చెబుతున్నది. ఇటీవలే మలయాళంలో టీజర్ కోసం డబ్బింగ్ చెప్పింది. తన డెడికేషన్‌కి షాక్ అయిపోయాను' అంటూ చెప్పుకొచ్చారు. ఇందులో రష్మికకు జోడీగా 'దసరా'ఫేం దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. ఈ సినిమా గురించి రష్మిక మాట్లాడుతూ 'ఇన్నాళ్లూ హీరోలకు జోడీగా నన్ను చూశారు. ఇప్పుడు నేనే హీరో.' అంటూ అందంగా నవ్వేసింది నేషనల్ క్రష్

# ప్రైవేట్ ఫంక్షన్‌లో స్టెప్పులేసిన రాజమౌళి



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు సినిమాను పాన్ ఇండియా లెవెల్‌కు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుంది. అయితే, జక్కన్నలో మరో టాలెంట్ ఉందని ఇప్పుడే తెలిసింది. ఇటీవలే జరిగిన ఓ ఫ్యామిలీ ఫంక్షన్‌లో స్టెప్పులేసి అందరినీ ఆశ్చర్యపరిచారు అది కూడా తన భార్య రమా రాజమౌళితో కలిసి స్టేజ్‌పై సందడి చేశారు. 'ప్రేమికుడు' సినిమాలోని ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన 'అందమైన ప్రేమరాణి..' అంటూ సాగే హిట్ పాటకు అదిరేలా స్టెప్పులేసి అందరినీ ఆకట్టుకన్నాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ డ్యాన్స్ వీడియో సినీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. జక్కన్న డ్యాన్స్ వీడియో చూసిన నెటిజన్లు, సినీ ప్రియులు 'మీలో ఈ టాలెంట్ కూడా ఉందా..?' అంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇండస్ట్రీలో ఓటమి ఎరుగని దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రాజమౌళి.. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి హిట్ సినిమాల తరువాత మహేశ్‌తో ఎంబి29 10తో బిజీగా మారాడు. టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్‌బాబు హీరోగా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను పూర్తిచేసుకుంటోంది. రాజమౌళి ప్రతి సినిమాకు తన భార్య రమానే కాస్ట్యూమ్ డిజైనర్ అన్న విషయం తెలిసిందే.